జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యాలయ విద్యార్థుల సత్తా




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సాహిత్య, సామాజిక సేవకు అరుదైన గౌరవం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 280 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 04 అక్టోబర్ 2026




# న్యాయాన్ని కేవలం వృత్తిగా చూడొద్దు

పేదలు, బలహీనులకు న్యాయం అందేలా న్యాయ సేవా సంస్థలు పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

పిల్లల సైబర్ భద్రత, ఆన్‌లైన్ వేధింపుల నివారణపై హైదరాబాద్‌లో నల్సా దక్షిణాది ప్రాంతీయ సదస్సు

**హైదారాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** న్యాయాన్ని కేవలం వృత్తిగా చూడకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతగా భావించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ న్యాయవాదిగా పనిచేస్తూనే పేదలు, బలహీనుల కోసం న్యాయాన్ని ఒక సాధనంగా ఉపయోగించారని గుర్తు చేశారు. డబ్బు లేకపోవడం వల్ల ఏ ఒక్కరికీ న్యాయం దూరం కాకూడదని పేర్కొన్నారు.జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 'డిజిటల్ వేదికలపై పిల్లలకు రక్షణ, సులభంగా న్యాయం అందించడం, ఆన్‌లైన్ లైంగిక వేధింపులను అరికట్టడం, పిల్లలకు అనుకూలమైన న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం' అనే అంశాలపై హైదరాబాద్‌లో రెండు రోజుల దక్షిణాది ప్రాంతీయ సదస్సు ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లల సైబర్ భద్రత అత్యంత కీలకమైన అంశమని అన్నారు.ప్రస్తుతం పిల్లలు ఎక్కువ సమయం అంతర్జాలంలో గడుపుతున్నారని, అయితే వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే విషయాలు చాలా మంది తల్లిదండ్రులకు తెలియడం లేదని సీఎం పేర్కొన్నారు. ఇంటర్నెట్, కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ, పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలు విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. మిగతా2లో...

# ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

● అంతా బాగుందనుకుంటే ప్రమాదమే ● ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి ● ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి ● ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు ● ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా




# దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే...

ఈవీఎంల పార్తిగా దుర్వినియోగం జరిగింది

లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి

మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు

కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు







# సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

**హైదారాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ భవానీనగర్ పోలీస్ స్టేషన్లో కస్టడీ వేధింపులపై తగిన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న ఇచ్చిన ఆదేశా లను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ మహ్మద్ షానవాజ్ ఆలం హైకో ర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి విచారణ

మిగతా2లో...

# ముువ్వన్నెల రెపరెపలు

● 21 స్వర్ణాలు సహా 85 పతకాలు ● 4వ స్థానంలో నిలిచిన భారత్ ● చివరిరోజు భారత్ పథకాల పంట ● హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం ● పురుషుల స్వర్ణం కూడా కైవసం ● ఫైనల్‌లో మలేషియాపై విజయం ● ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు



**నగోయా, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** 2026 ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో ముువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. క్రీడల చివరి రోజున ఐదు స్వర్ణ పతకాలు సాధించిన భారత్ మొత్తం 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో 85 పతకాలు సాధించి పతకాల పట్టికలో

మిగతా2లో...

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

● చివరి నిమిషంలో రద్దు.. పర్యటనకు కారణాలు అధికారికంగా వెల్లడి కాలేదు




# ఈనెల 10నుండి బతుకమ్మ వేడుకలు

● 18వరకు అత్యంత వైభవంగా నిర్వహణ

● రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సంజయ్ జాజు వెల్లడి

● బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



**హైదారాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల మిగతా2లో...



# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది

- కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు
- ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు

**హైదారాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్‌రావు అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల

మిగతా2లో...

# కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం..

మెట్రో - ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

మెట్రో, ఆర్టీసీలో ప్రయాణించిన భట్టి, పొన్నం

బస్సులోనూ ప్రయాణికులతో భట్టి ముచ్చట

ప్రజా రవాణాను బలోపేతం చేస్తాం: పొన్నం



**హైదారాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రయాణికులకు ఒకే పాస్‌తో మిగతా2లో...



# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

ఆస్పత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి

సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి

అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి

విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

సౌకర్యాల కల్పనపై అధికారులకు సీఎం దిశానిర్దేశం

**హైదారాబాద్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు,

మిగతా2లో...

# కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

మరింత సులభంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు. ఉప ముఖ్యమంత్రి పలువురు ప్రయాణికులతో నేరుగా మాట్లాడి కామన్ పాస్ వినియోగం ఎలా ఉంది మెట్రో నుంచి బస్సుకు మారే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతు న్నాయా ప్రయాణం సులభమైందా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కామన్ పాస్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు ప్రయాణికులు భట్టికి తెలిపారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల సమయం ఆదా అవుతోందని చెప్పారు. ప్రత్యేకంగా మరో టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేకపోవడం సౌకర్యంగా ఉందన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత ఏ బస్సు ఎక్కాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయంలో గతంలో ఎదురయ్యే అయోమయం కూడా తగ్గిందని ప్రయాణికులు వివరించారు. ప్రజా రవాణా వ్యవస్థలో మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేయడం వల్ల రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ బస్సులో సెక్రటేరియట్ వరకు ప్రయాణించారు. బస్సులోనూ ప్రయాణికులతో ముచ్చటిస్తూ కామన్ పాస్ వినియోగం, ప్రయాణ సౌకర్యం, మెట్రో--బస్సు అనుసంధానంపై వారి అభిప్రాయాలను తెలుసుకు న్నారు. ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ విధానం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ బస్సులను సమన్వయంతో వినియోగించుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, అయోమయం తగ్గుతాయని తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న మహిళలు, ఇతర ప్రయాణికులతో మాట్లాడగా కామన్ పాస్ విధానం సౌకర్యవంతంగా ఉందని వారు చెప్పారని భట్టి పేర్కొన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత తమ ఇల్లు, కార్యాలయం లేదా ఇతర గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రయాణం మరింత సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా రవాణాలోని వివిధ మార్గాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేసి ప్రయాణికులకు 'సీమ్‌లెస్' ప్రయాణ అనుభూతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. ప్రస్తుతం మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేశామని, భవిష్యత్తులో ఆటోలు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే పాస్‌తో ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగించుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు సమయం, శ్రమతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రజా రవాణాను బలోపేతం చేయడం ముఖ్యమైన పరిష్కారమని పేర్కొన్నారు.

# న్యాయాన్ని కేవలం వృత్తిగా చూడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చిన్నపాటి పొరపాట్లు కూడా పిల్లలతో పాటు వారి కుటుంబాలపై, సమాజంపై ప్రభావం చూపవచ్చని అన్నారు. పిల్లలపై సైబర్ నేరాలను ఎలా అరికట్టాలి, వారిని ఆన్‌లైన్ ముప్పుల నుంచి ఎలా రక్షించాలి, బాధిత పిల్లలకు సకాలంలో న్యాయం ఎలా అందించాలనే అంశాలపై సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పోలీసులు, భరోసా కేంద్రాలు, బాలల సంరక్షణ విభాగాలు, బాలల సంక్షేమ కమిటీలు, ప్రత్యేక న్యాయస్థానాలు, న్యాయ సేవా సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే పిల్లలకు పూర్తి రక్షణ కల్పించగలమని తెలిపారు. మహిళలు, పిల్లలకు ఒకే చోట పోలీసు సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, సలహా సేవలు అందించేలా భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని సీఎం వివరించారు. దేశంలోనే తొలి బాలల అనుకూల న్యాయస్థానాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసు శాఖలోని మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో సైబర్ ప్రయోగశాలలు పనిచేస్తున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు మూడు వేల మందికి పైగా బాలల సంరక్షణ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు సీఎం వెల్లడించారు. బాధిత పిల్లలకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం వంటి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని చెప్పారు. పిల్లల చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర న్యాయ సేవా సంస్థ, పాఠశాల విద్యాశాఖతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. న్యాయం అంటే కేవలం నేరస్తుడికి శిక్ష పడటం మాత్రమే కాదని, బాధితుడి జీవితాన్ని తిరిగి నిలబెట్టడం, అతనికి గౌరవాన్ని పునరుద్ధరించడం కూడా న్యాయంలో భాగమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా బాలల విషయంలో వారు కోల్పోయిన బాల్యాన్ని తిరిగి అందించేలా వ్యవస్థ పనిచేయాలని పేర్కొన్నారు. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవా సంస్థతో కలిసి సమగ్ర భద్రతా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. **తీర్పుతో న్యాయం ముగియదు** కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి రాంమేఘువాల్ మాట్లాడుతూ న్యాయం కోసం సాగే ప్రయాణం కేవలం తీర్పుతో ముగిసిపోదని అన్నారు. బాధిత బాలలకు సలహా సేవలు, అవసరమైన వైద్యం, విద్య కొనసాగింపు, పరిహారం, సురక్షిత పునరావాసం అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. 2024 నుంచి అమల్లో ఉన్న పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం ప్రాధాన్యాన్ని వివరించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సంచార లోక్ అదాలత్ వాహనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

# ముమ్మందు ఆర్థిక సవాళ్లు తప్పవు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలాకాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు.

దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరించడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పారు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతున్నాయని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు.

ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు.

# దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే...

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు.

"ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్టేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు.

# ముప్పన్నెల రెపరెపలు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగో స్థానంలో నిలిచింది. క్రికెట్‌లో పాకిస్థాన్‌పై భారత్ 19 పరుగుల తేడాతో విజయం సాధించి వరుసగా రెండోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని అందుకుంది. హాకీలోనూ పురుషుల జట్టు మలేషియాపై 5-1తో గెలిచి పసిడి పతకం సాధించింది. దీంతో 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత పొందింది. ఆర్చరీలో కుమ్‌కుమ్ మొహోద్ మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించగా, రెజ్లింగ్‌లో ఆమన్ షెరావత్ 57 కేజీల విభాగంలో పసిడి పతకం గెలుచుకున్నాడు. గోల్ఫ్‌లో ప్రణవి శరత్ మహిళల వ్యక్తిగత విభాగంలో భారత్‌కు చారిత్రక స్వర్ణాన్ని అందించింది. మహిళల గోల్ఫ్ జట్టు విభాగంలో భారత్ రజత పతకం సాధించింది. మొత్తం 495 మంది భారత క్రీడాకారులు 36 క్రీడాంశాల్లో పోటీపడ్డారు. 14 రోజుల పాటు సాగిన ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సాధించిన పతకాలు దేశ క్రీడా ప్రతిభను చాటాయి.

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

**హైదరాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. ఒక రోజు పర్యటనలో భాగంగా ఆదివారం రాష్ట్రానికి రావాల్సి ఉండగా కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. అయితే పర్యటన రద్దుకు గల కారణాలను అధికారికంగా వెల్లడించలేదు. షెడ్యూల్ ప్రకారం శనివారం రాత్రి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంది. అమిత్ షా పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే అనూహ్యంగా పర్యటన రద్దు కావడంతో కారణాలపై స్పష్టత లేకుండా పోయింది. ఢిల్లీలో అత్యవసర పరిణామాలు లేదా ఇతర అనివార్య కారణాల వల్లే పర్యటన రద్దయి ఉండొచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ పర్యటనను అమిత్ షా ఎప్పుడు చేపడతారనే విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

# ఈనెల 10నుండి బతుకమ్మ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు.

# సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయ వాది వాదనలు వినిపిస్తూ ఎలాంటి క్రిమి నల్ కేసులు లేకపోయినా పిటిషనర్ను ఆగస్టు 6న పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారన్నారు. దీనిపై కమిషనర్ తో సహా అధికా రులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారించిన కోర్టు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి ఒకవేళ ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న కమిషనర్ ను ఆదేశించినా చర్యలు తీసుకో లేదన్నారు. అందువల్ల కమిషనర్పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రతివాది అయిన పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనారు నోటీసులు జారీ చేస్తూ విచారణను నవంబరు 6కు వాయిదా వేశారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం కారణాలు చెబుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని, రైతులు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల్లో మార్పు సంకేతమని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

# హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తా: ఉత్తమ్




**హైదరాబాద్,అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తుంగతుర్తి నుంచి పోటీ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు హుజూర్‌నగర్‌తో ఉన్న అనుబంధం కొనసాగుతుందని, రాబోయే ఎన్నికల్లోనూ అక్కడి నుంచే బరిలో ఉంటానని తెలిపారు. తుంగతుర్తిలోని తన స్వగ్రామం తాటిపాముల అభివృద్ధి పనులపై కూడా మంత్రి వివరించారు.

# విద్యా వ్యవస్థలో కులవివక్షకు చట్టపరమైన అడ్డుకట్ట వేయాలి

## • కేయూలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు






**హనుమకొండ, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యాసంస్థల్లో అణగారిన వర్గాల విద్యార్థులపై కొనసాగుతున్న కులవివక్షకు చట్టపరంగా అడ్డుకట్ట వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కులవివక్ష కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, డ్రాప్‌అవుట్లు, ఆత్మహత్యలు వంటి విషాదకర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తెలంగాణలో రోహిత్ వేముల చట్టం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజాం హాల్లో శనివారం అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రోహిత్ వేముల యాక్ట్'పై వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేయూ కన్వీనర్ దండు నవకిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యాసంస్థల్లో కులవివక్ష, విద్యార్థుల సమస్యలు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై చర్చించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్, విద్యా పరిరక్షణ కమిటీ కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గాలు ఉన్నత విద్యలోకి ప్రవేశించడం సుదీర్ఘ పోరాట ఫలితమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించాల్సిన చోట వారిని ఆత్మన్యూనతకు గురిచేయడం, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను ఆలస్యం చేయడం, రీయింబర్స్‌మెంట్ ఉన్నప్పటికీ ఫీజులు వసూలు చేయడం వంటి చర్యలు వివక్షకు కొత్త రూపాలుగా మారుతున్నాయని అన్నారు.ఏఎస్ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దొంత ప్రశాంత్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేసి ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులవివక్షను నిర్మూలించేందుకు తెలంగాణలో రోహిత్ వేముల చట్టం తీసుకురావడానికి అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.కేయూ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రొఫెసర్ వై. వెంకయ్య, కేయూ కాలేజెస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ప్రొఫెసర్ వరలక్ష్మి మాట్లాడుతూ విద్యాలయాల్లో వివక్ష నిర్మూలనకు సమష్టి కృషి అవసరమన్నారు. కేయూ ప్రొఫెసర్ జి. సమ్మయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కేయూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ నాయకుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. న్యాయవాది బండి మొగిలి సామాజిక చైతన్యం అవసరమన్నారు.సమావేశంలో ప్రొఫెసర్ బిక్షాలు, న్యాయవాది దండు మోహన్, డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు చుంచు రాజేందర్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు దూడపాక శ్రీకృష్ణ, మంద నరేష్, శ్రవణ్, అన్నమయ్య, సాయికుమార్, రొడ్డ రాంబాబు, భారత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య, సామాజిక సేవకు అరుదైన గౌరవం

## - రాణి నల్లమోతుకు గౌరవ డాక్టరేట్







**హైదరాబాద్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ రాణి నల్లమోతుకు అరుదైన గౌరవం దక్కింది. సేవా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన వెబ్బిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న ఆమెకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాణి నల్లమోతు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు అండగా నిలుస్తూ ప్రజా సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. సాహిత్య రంగంలోనూ ఆమె చేస్తున్న కృషికి ఈ గౌరవం గుర్తింపుగా నిలిచింది.ఆమె సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ గౌరవం సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది.ఈ సందర్భంగా రాణి నల్లమోతు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన వెబ్బిక్ యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు.

# నిరుపేదలకు 5 వేల ఇళ్ల నిర్మాణం







## రూ.300 కోట్లతో సత్తుపల్లి, అశ్వారావుపేటలో ఇళ్లు: మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తాన్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల అంచనా వ్యయంతో 5 వేల ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారంలో తాన్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం, ప్రయోగశాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణతో కలిసి సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఆధునిక పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే, తాన్లా ఫౌండేషన్‌కు చెందిన ఉదయ్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో 5 వేల ఇళ్లను నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. రాబోయే దసరా సందర్భంగా భూమిపూజ నిర్వహించనున్నట్లు చెప్పారు. అర్హులైన నిరుపేదలకు స్థలాల కేటాయింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణపురంలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందని మంత్రి తెలిపారు. పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఫౌండేషన్లు, సంస్థలకు ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు.కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ తాన్లా ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. కేవలం ఐదు నెలల్లో దాదాపు రూ.9 కోట్ల విలువైన మందులను పేదలకు ఉచితంగా లేదా సహాయంగా అందించడం విశేషమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గంగారం కేంద్రంలో ఆధునిక వైద్య పరికరాలు, ప్రయోగశాల సేవలు అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ భద్రాచలం పీవో బి. రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యాలయ విద్యార్థుల సత్తా



**పరకాల,అక్టోబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని విద్యాలయ పాఠశాల విద్యార్థులు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటారు. అండర్-10, అండర్-12, అండర్-14 వయసు విభాగాల్లో పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, 22 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచారు.వీరిలో 6 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 12 మంది విద్యార్థులు రజత పతకాలు, 4 మంది విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ ఆర్వీఎన్ రావు (గోపి), వైస్ ప్రిన్సిపల్ హిమబిందు, పీడీలు మహేందర్, కరుణాకర్‌తో పాటు ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోనూ రాణించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, పరకాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# బండి సంపత్ కుమార్‌కి ప్రాణదాత అవార్డు ప్రధానం...



**కరీంనగర్, అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ, పి.జి. కళాశాల కంప్యూటర్ విభాగధిపతి , అకాడమిక్ కోఆర్డినేటర్ బండి సంపత్ కుమార్ కు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసరా ప్రాణదాత 2026 అవార్డును ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. సంపత్ కుమార్ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో విద్యార్థులను రక్తదానం పట్ల ప్రోత్సహిస్తూ, తాను స్వయంగా 25 సార్లు ఆపద సమయంలో రక్తదానం చేసినందుకుగాను జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసరా ప్రాణదాత అవార్డు గ్రహీత బండి సంపత్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏవో బి. శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ పదవులకు దరఖాస్తులు స్వీకరించిన పీసీసీ పరిశీలకులు




**కరీంనగర్, అక్టోబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** అక్టోబర్ 3న ఉదయం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ - జిల్లా, అసెంబ్లీ, నగర, మండల, గ్రామ, డివిజన్ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ పరిశీలకులుగా నియమితులైన శ్రీ చెట్కూరి కమలాకర్ యాదవ్, శ్రీ బొద్దు రాకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా కరీంనగర్, హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ నేతల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్ష పదవికి, వివిధ నియోజకవర్గాల ఓబీసీ సెల్ అధ్యక్ష పదవులకు, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్ష పదవులకు, అలాగే ఓబీసీ సెల్ రాష్ట్ర కమిటీలో పదవుల కోసం నేతలు దరఖాస్తులు సమర్పించారు.ప్రధానంగా జిల్లా నుండి దాదాపు 20 మంది జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్ష పదవిని ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించినట్లు పీసీసీ పరిశీలకులు తెలిపారు.

# ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన రామడుగు సర్పంచ్



**రామడుగు, అక్టోబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని రామడుగు గ్రామ సర్పంచ్ ఎం.డి. మొయిజ్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొయిజ్ పుష్పగుచ్ఛం అందజేసి వేం నరేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. రామడుగు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ మొయిజ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో రామడుగు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# అడిషనల్ ఎస్పీ కారుకు తప్పిన ప్రమాదం

**- టిప్పర్‌ను ఢీకొన్న కారు.. స్వల్పంగా దెబ్బతిన్న వాహనం**



**ములుగు, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డులో ఫైర్‌స్టేషన్ సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ములుగు అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ప్రయాణిస్తున్న కారు స్వల్పంగా దెబ్బతింది. పోలీస్ స్టేషన్‌కు పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా మెయిన్‌రోడ్డుకు చేరుకునే సమయంలో కారు ముందున్న టిప్పర్‌ను వెనుక భాగంలో ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో అడిషనల్ ఎస్పీ ఎలాంటి గాయాలు లేకుండా క్షేమంగా బయటపడ్డారు. కారు స్వల్పంగా దెబ్బతినగా, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

**• సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం**





**మల్లంపల్లి, అక్టోబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు హాజరై, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేయించి అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు తొలి బాటలని, ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, వార్డు సభ్యుడు పాషా, కొంగరి నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేంద్రచారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, బాలింతలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**- చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేసిన సర్పంచ్ పసుల కార్తీక్**



**జేడీ మల్లంపల్లి అక్టోబర్ 3( పి సి డబ్ల్యూ న్యూస్ ):** మండలంలోని మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ పసుల కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం,పరిశుభ్రత, ఆరోగ్యం,సమతుల్య ఆహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు.చిన్నారుల విద్య,ఆరోగ్యం,పోషణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు,పంచాయతీ కార్యదర్శి మహేందర్,అంగన్వాడీ సూపర్‌వైజర్,అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో నేడు జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు



**ములుగు, అక్టోబర్ 03 ( పి సి డబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును ఆదివారం (అక్టోబర్ 04) మేడారం సమ్మక్కసారలమ్మ వద్ద నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ ముష్నేపల్లి కుమార్ గౌడ్ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు జరిగే సదస్సుకు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సర్పంచులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సదస్సుకు తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపు సత్యనారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు అశోక్‌రావు, రాష్ట్ర కార్యదర్శి సంపత్ నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.సర్పంచుల సమస్యలు, హక్కులపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రెండు జిల్లాల సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భాగస్వామ్యాన్ని అందించాలని కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఇంచర్లలో తొలిముద్ద పథకానికి శ్రీకారం



**ములుగు, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం 'తొలిముద్ద' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగడమే తొలిముద్ద పథకం లక్ష్యమన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, తాగునీటి వసతి, ఆటస్థలాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కోరాండ్ల పద్మ, ఆయా, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల రక్షణకు చెత్త సేకరణ

**- అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు**



**ములుగు, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ములుగు గట్టమ్మ సమీపంలోని అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో ప్రజలు పడవేసే ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో పడేసే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వన్యప్రాణులు ఆహారంగా తీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. దీనివల్ల వాటి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు అటవీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు అటవీ ప్రాంతాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని, వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని అటవీశాఖ అధికారులు కోరారు.

# బతుకమ్మ పండుగ నేపథ్యంలో పారిశుధ్య పనుల పరిశీలన

**- పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు...**



**మల్లంపల్లి అక్టోబర్ 04 (పీసీడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ పండుగ నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య పనులను సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించే పనులను పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. పండుగ రోజుల్లో ప్రజలు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, కారోబార్ రమేష్, వార్డు సభ్యులు సిహెచ్. మహేందర్, పాషా, జింక వేణు, దయ్యాల చంద్రమౌళి, కొంగరి నరేందర్, కూచన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి: బడే నాగజ్యోతి




**తాడ్వాయి, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. తాడ్వాయి మండలంలో దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టభద్రులను కలిసి నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలు, విద్యారంగ సమస్యలను వివరించి పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని సూచించారు.22-ఏ జాబితా పేరుతో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేదలు, రైతుల భూములపై అనిశ్చితి నెలకొనడం ఆందోళనకరమని అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేడారం అభివృద్ధికి రూ.300 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న ప్రభుత్వం, ఆ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చూపించాలని డిమాండ్ చేశారు. మేడారంలో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, రవాణా వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి సమస్యలకు అండగా ఉంటామని నాగజ్యోతి తెలిపారు. సమావేశంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార అవగాహన

**కరీంనగర్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా శనివారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటిలోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక సూచించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్ జమీనా, ఏఎన్‌ఎం స్వరూప, ఆశా కార్యకర్త, ఆయా, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్‌లో మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

**- సందెల రాజు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం హన్మకొండ జిల్లా ఇంచార్జి**



**హనుమకొండ, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యు ల నియామకాల్లో రొటేషన్ పద్ధతిని అమలు చేసి, మాది గతో పాటు ఎస్సీ ఉపకులాల కు చెందిన అర్హులైన జర్నలి స్టులకు అవకాశం కల్పించాల ని తెలంగాణ మాదిగ జర్నలి స్ట్ ఫోరం హనుమకొండ జిల్లా ఇంచార్జి సందెల రాజు కోరా రు. ఎస్సీ వర్గాల సమస్యల ను సమర్థవంతంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల కు కమిషన్ లో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వారి సమ స్యలపై మరింత అవగాహన, చర్చకు అవకాశం ఏర్పడు తుందని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ కమిషన్ నియామకాల్లో సామాజిక న్యాయం, సముచి త ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సందెల రాజు విజ్ఞప్తి చేశారు.

# కమలాపూర్‌లో భూభారతి రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**• 15 రోజుల తర్వాత పునఃప్రారంభం.. రైతుల్లో హర్షం**




**కమలాపూర్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం భూభారతి రిజిస్ట్రేషన్లు పునఃప్రారంభమయ్యాయి. గత 15 రోజులుగా కంప్యూటర్ ఆపరేటర్ సెలవులో ఉండటంతో నాలా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి, మార్ట్‌గేజ్ తదితర రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తహసీల్దార్ సురేష్‌కుమార్ చొరవతో రిజిస్ట్రేషన్లు తిరిగి ప్రారంభమయ్యాయి. దీంతో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు, దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

# కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థను తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా శనివారం 3, 11, 29వ డివిజన్లలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. 11వ డివిజన్ కట్టరాంపూర్‌లో స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సయ్యతో కలిసి సుడా నిధులు రూ.3 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. 3వ డివిజన్ మాణిక్యేశ్వరీ నగర్ రోడ్ నంబర్2లో కార్పొరేటర్ సాదినేని లావణ్య మునీందర్‌తో కలిసి నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.24.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 29వ డివిజన్ కిసాన్ నగర్, మంగని వాడ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్ సోమిడి





వేణుప్రసాద్‌తో కలిసి యూఐడీఎఫ్ నిధులు రూ.70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం 28, 29వ డివిజన్ల పరిధిలో హనుమాన్ దేవాలయం సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.56 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులుఅధికారుల సమన్వయంతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, గాజా రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఐఎం నూతన జాతీయ కార్యవర్గాన్ని సన్మానించిన గులాం అహ్మద్ హుస్సేన్, నాయకులు



**కరీంనగర్, అక్టోబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐఎంఐఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సయ్యద్ హుస్సేన్ అన్వర్ ను, జాతీయ జాయింట్ సెక్రటరీ గా ఎన్నికైన సయ్యద్ ముష్తాఖ్ అహ్మద్ ను, కోశాధికారిగా ఎన్నికైన మొహసీన్ బలాలను ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, 60వ కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ లతో పాటు కరీంనగర్ ఎంఐఎం నాయకులు, దారుస్సలాం హెడ్ క్వార్టర్స్ ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం హైదరాబాద్లో కలిసి పూలమాలలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే, విజ్ఞులైనటువంటి నాయకులకు జాతీయ కార్యవర్గంలో ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. పార్టీ కంటే గొప్ప ఎవరు కాదని, మరొక్కసారి నిరూపితమైందన్నారు. వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు, వస్తుంటారు, పోతుంటారు కానీ పార్టీ కోసం నిబద్ధత కలిగినటువంటి నాయకులకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని, మరోసారి రుజువైందన్నారు. పార్టీ కోసం అనునిత్యం నిబద్ధతతో కష్టపడే నాయకులకు జాతీయ కార్యవర్గంలో చోటు కల్పించినందుకు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎంఐఎం ఇంచార్జి యాసర్ అర్ఫత్ ను, ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేలు మాజిద్ హుస్సేన్ ను, కౌసర్ మొహియుద్దీన్ ను, జాఫర్ హుస్సేన్ మేరాజ్ ను, మీర్ జుల్ఫీఖార్ అలీఖాన్ ను, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ ఎఫైన్దిని ఆత్మీయంగా గులాం అహ్మద్ హుస్సేన్ సన్మానించారు. ఈకార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, కంటెస్టడ్ కార్పొరేటర్లు సురేష్, అబ్దుల్ గఫ్ఫార్, వాజిద్ అలీఖాన్, నాయకులు ఎంఏ సలీం, ఫసియుద్దీన్ ఖాలీద్, మేరాజోద్దీన్, పాషావోద్దీన్, ప్రతాప్ సింగ్, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన, గ్రామీణ ప్రజలకు భరోసానిచ్చే క్యాన్సర్ ఆసుపత్రి: మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో షిరిడీ సాయి జనమంగళ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.200 కోట్లకు పైగా అంచనా వ్యయంతో నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపురంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు, హెచ్‌పీవీ టీకాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, వైద్య ఖర్చుల భయంతో చాలామంది ఆలస్యంగా చికిత్స పొందుతున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు ఉచిత వైద్యం, వ్యాక్సినేషన్ అందించేందుకు ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అన్నారు. ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని







తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ఏర్పాటుతో అశ్వారావుపేట, ములకలపల్లి, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సీపీ సునీల్‌దత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం
- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సర్పంచ్ ఆదేశం



**ఏటూరునాగారం, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డులో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాల యం సమీపంలో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శనివారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శంకుస్థాపన చేశారు. నూతన రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలతో పాటు దేవాలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, ఎక్స్ ఎంపీపీ తూరం పద్మ, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, కక్ర రవీందర్, చంద లక్ష్మీనారాయణ, కుమ్మరి చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో అక్రమ వసూళ్లకు చెక్ పెట్టాలి



- జర్నలిజం పేరుతో బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌పై విచారణకు స్థానిక జర్నలిస్టుల ఫిర్యాదు

**కీసర సర్కిల్, జవహర్‌నగర్, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** జవహర్‌నగర్ జీహెచ్‌ఎంసీ పరిధిలో మీడియా పేరుతో కొంతమంది వ్యక్తులు అక్రమ వసూళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ సీఐ సైదులును కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డిజిటల్ మీడియా పేరుతో ఐడీ కార్డులు చూపిస్తూ కొంతమంది వ్యక్తులు ప్రజలు, వ్యాపారులు, గృహ నిర్మాణదారులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. గృహ నిర్మాణాలు, ప్రభుత్వ అనుమతులు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ అధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు. మీడియా సంస్థకు చెందిన గుర్తింపు కార్డు కలిగి ఉండటం మాత్రమే ప్రజలను బెదిరించేందుకు లేదా డబ్బులు వసూలు చేసేందుకు హక్కు ఇవ్వదని జర్నలిస్టులు పేర్కొన్నారు. నిజమైన జర్నలిజం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వాస్తవాలను పరిశీలించి అధికారులను ప్రశ్నించడం, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఏదైనా వ్యక్తి లేదా నిర్మాణంపై ఫిర్యాదు వచ్చినప్పుడు అధికారులు వాస్తవాలను స్వతంత్రంగా పరిశీలించి, సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకుని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. మీడియా పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు ఆధారాలను భద్రపరచుకుని పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. కొంతమంది వ్యక్తులపై వస్తున్న ఆరోపణల కారణంగా మొత్తం జర్నలిస్టు సమాజంపై అపోహలు ఏర్పడకూడదని, ప్రజా సమస్యల కోసం నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. జర్నలిజం ప్రజలను భయపెట్టేందుకు కాదని, ప్రజలకు భరోసా కల్పించేందుకు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికేనని పేర్కొన్నారు. జవహర్‌నగర్ ప్రాంతంలో మీడియా పేరుతో అక్రమ వసూళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారనే ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని స్థానిక జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు.

# మల్లంపల్లి ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళల సందడి
- శివాజీనగర్ కాలనిలో పండుగ వాతావరణం



**జేడీ మల్లంపల్లి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి గ్రామంలోని శివాజీనగర్ కాలనిలో లో బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవ రోజు బొడ్డెమ్మ వేడుకల్లో భాగంగా కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకుని బొడ్డెమ్మను అందంగా తీర్చిదిద్దారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బొడ్డెమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. చిన్నారులు, మహిళలు కలిసి వేడుకల్లో పాల్గొనడంతో శివాజీనగర్ కాలనిలో లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు తెలంగాణ పల్లె సంస్కృతిని ప్రతిబింబించే పాటలు ఆలపిస్తూ, కోలాటాలతో సందడి చేశారు. సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా బొడ్డెమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని మహిళలు తెలిపారు. బొడ్డెమ్మ వేడుకలతో కాలనీలో ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## తప్పుడు వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై పిర్యాదు



**కరీంనగర్ అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ చౌక్ అభివృద్ధి అక్రమాల కలకలం అని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మౌనంపై ఆంతర్యమేమిటని తెలంగాణ అడ్డా అనే పిడిఎఫ్ పేపర్ ద్వారా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ మా నాయకునిపై వ్యక్తిగతంగా పరువు నష్టం చేయాలనే దుర్బుద్ధితో కావాలని చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆస్తపురం రమేష్,ఎండి చాంద్,ఎండి మిరాజ్,సయ్యద్ ఖలీల్,మహమ్మద్ భారీ టుటౌన్ సిఐ కి ఫిర్యాదు చేశారు.అసలు వాస్తవం ఏమిటంటే ఆ రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి గానీ చౌక్ సుందరీకరణకు సంబంధించి గానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా సుడా నిధులు చెల్లించలేదు అసలు ఎమీ రికార్డే కాలేదు.ఇదేది కాకుండా అక్రమాల కలకలం అని విజిలెన్స్ విచారణ జరుగాలని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మౌనం వెనుక ఆంతర్యమేమిటని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా పరిగణించి సోషల్ మీడియాలో అజీమ్ మహమ్మద్ అనే వ్యక్తి ద్వారా పోస్టు చేస్తూ వ్యక్తిగతంగా డ్యామేజ్ చేయాలని చూస్తున్నారని దీని వెనుక ఎవరి హస్తం ఉందో కూడా ఎంక్వయిరీ చేయాలని కోరుచున్నారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కోమటిరెడ్డి ని ఎలాగైనా డ్యామేజీ చేయాలనే కుట్రలో భాగంగా సోషల్ మీడియా వేదికగా ఒక పిడిఎఫ్ పేపర్ ను ఆసరాగా చేసుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు పిర్యాదు చేయడం జరిగింది.

## సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రూ.1.74 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం: మంత్రి పొంగులేటి





**సత్తుపల్లి/కల్లూరు, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు.సత్తుపల్లి మున్సిపాలిటీ 1వ వార్డులో రూ.50 లక్షల అంచనా వ్యయంతో, 12వ వార్డులో రూ.40 లక్షలతో, 14వ వార్డులో రూ.40.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే కల్లూరు మున్సిపాలిటీ 17వ వార్డులో రూ.44.50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం రూ.1.74 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రెయిన్ల నిర్మాణాన్ని ప్రాధాన్యంతో చేపడతామని పేర్కొన్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాటి కంటి రవీందర్ ఎన్నిక





**కమలాపూర్ అక్టోబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తాటి కంటి రవీందర్ తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య అధ్యక్షతన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాదులో శనివారం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ హాజరయ్యారు.ఈ సమావేశంలో తాటి కంటి రవీందర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తాటికంటి రవీందర్ ను అభినందించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికంటి రవీందర్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలోని ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన నాతోటి ఆరోగ్య మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం

### - పిన్నపాకలో 79 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**తల్లాడ, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తల్లాడ మండలం పిన్నపాక గ్రామంలో 79 మంది అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఇళ్ల స్థలాల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విధంగా పథకం అమలవుతోంది.పిన్నపాకలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాల పట్టాలు అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. పిన్నపాకకు తొలి విడతలో 25 ఇళ్లు కేటాయించి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నామని చెప్పారు. స్థలాలు లేని 79 మంది అర్హులకు పట్టాలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పిన్నపాక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మన అందరి బాధ్యత.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

### - స్వచ్ఛ కమలాపూర్‌కు ప్రజలందరూ సహకరించాలి: సర్పంచ్ పబ్బు సతీష్





**కమలాపూర్ అక్టోబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం లో ప్రతి శనివారం జరిగే స్వచ్ఛ కమలాపూర్ శ్రమదాన కార్యక్రమం కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో 21 వ వారం కొనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ కమలాపూర్ కు మద్దతు తెలిపి అందరూ బాధ్యతగా పాల్గొనాలని అన్నారు.స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఊరు కోసం ఒక్కరోజు శ్రమదాన కార్యక్రమం అభినందనీయమని అన్నారు.గ్రామం బాగు కోసం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామాన్ని స్వచ్ఛ కమలాపూర్ గా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్లా రమేష్, వార్డు సభ్యులు నాయకులు జన్ను బిక్షపతి,మార్కా అశోక్, అవునూరి తిరుపతి,పిల్లి సతీష్, ఎండపల్లి మల్లారెడ్డి,రాం శెట్టి రాజయ్య,తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి,పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య,తౌటం రవీందర్, మౌటం సంపత్,గ్యాస్ ఏజెన్సీ మాట్ల రాజా వీరు,మాట్ల ఐలయ్య,దేవయ్య,అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర సభ్యులు,గరుడ గణపతి భజన మండలి సభ్యులు,యువతి యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి కుప్పకూలి జేసీబీ డ్రైవర్ దుర్మరణం





### - వెన్నవల్లి గుట్ట వద్ద విషాదం.. తవ్వకాల సమయంలో ప్రమాదం



**కల్లూరు, అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామ శివారులోని గుట్ట వద్ద శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పెద్ద కోరుకొండివెన్నవల్లి గ్రామాల మధ్య గుట్ట వద్ద తవ్వకాలు జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా మట్టి కుప్పకూలడంతో అక్కడ పనిచేస్తున్న జేసీబీ డ్రైవర్ మట్టిలో చిక్కుకుని మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది.స్థానికుల కథనం ప్రకారం వెన్నవల్లి గుట్ట పరిసరాల్లో కొంతకాలంగా తవ్వకాలు జరుగుతున్నాయి. తవ్వకాలు లోతుగా, సొరంగం తరహాలో సాగుతున్న సమయంలో మట్టి ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు వారు పేర్కొన్నారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తులో తేలాల్సి ఉంది.**అనుమతులపై ప్రశ్నలు** గుట్ట వద్ద జరుగుతున్న తవ్వకాలకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టారా? భద్రతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో తవ్వకాలు జరుగుతున్నాయనే విషయంపై గతంలోనే ఆందోళనలు వ్యక్తమైనట్లు వారు చెబుతున్నారు.ఘటనపై మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, భద్రతా చర్యలు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే బాధ్యత ఎవరిదనే విషయాన్ని విచారణ ద్వారా తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.జేసీబీ డ్రైవర్ మృతికి దారితీసిన అసలు కారణాలు, తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా లేదా, నిబంధనలు పాటించారా అనే అంశాలు అధికారిక దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.




# సిరాజ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

భారత్–వెస్టిండీస్ మూడో వన్డేలో మహ్మద్ సిరాజ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. రనౌట్ కోసం గుర్నూర్ బ్రార్ విసిరిన బంతి సిరాజ్ తలకు బలంగా తగిలేలా దూసుకొచ్చింది. ఆ సమయంలో సిరాజ్ నేలపై పడుకుని ఉండగా.. బ్రార్ వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతిని విసిరాడు. అయితే అదృష్టవశాత్తూ బంతి సిరాజ్ తలకు కొద్దిగా పైనుంచి వెళ్లిపోయింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సిరాజ్.. ఏం జరిగిందో అర్థం కాక అలాగే చూస్తుండిపోయాడు. ఈ ఘటనను చూసిన రోహిత్ శర్మ నవ్వు ఆపుకోలేకపోయాడు. దీంతో మైదానంలో కాసేపు సరదా వాతావరణం నెలకొంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ వెస్టిండీస్ ముందు 352 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఆరంభంలో కోహ్లీ, గిల్ నిరాశపర్చినా.. రోహిత్, గైక్వాడ్ మ్యాచ్‌ను గాడిలో పెట్టారు. తర్వాత వచ్చిన రాహుల్ తనదైన శైలిలో ఆడుతూ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. ఈ క్రమంలో సెంచరీ పూర్తి చేసుకొని 129 పరుగుల వద్ద తన కెరీర్ బెస్ట్ స్కోర్‌ను నమోదు చేసుకున్నాడు. ప్రస్తుతం బౌలింగ్ చేస్తున్న భారత్.. వెస్టిండీస్‌ను కట్టడి చేసేందుకు శ్రమిస్తోంది. అద్భుతమైన బాల్‌తో క్యాంప్‌బెల్‌ను సిరాజ్ ఔట్ చేసినప్పటికీ.. జంగూతో కలిసి హోప్ ఇన్నింగ్స్‌ను బలంగా నిర్మిస్తున్నాడు. 15 ఓవర్లు పూర్తయ్యే సమయానికి వెస్టిండీస్ ఒక వికెట్ నష్టానికి 106 పరుగులు చేసింది.

# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

**ఆసియా క్రీడల్లో స్వర్ణం నిలబెట్టుకున్న భారత్**

**20 బంతుల్లోనే అభిషేక్ శర్మ అర్ధశతకం**






ఆసియా క్రీడల క్రికెట్‌లో భారత జట్టు మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో 19 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (61), తిలక్ వర్మ (51 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో పాక్ 192/6 స్కోరుకే పరిమితమైంది. హసన్ నవాజ్ (96 పరుగులు) ఒంటరి పోరాటం చేసినా.. పాక్‌ను గెలిపించలేకపోయాడు. హసన్ నవాజ్ చివరి బంతికి అవుటయ్యాడు.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. పాక్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 20 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. దీంతో పాక్‌పై టీ20ల్లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో 2025లో దుబాయ్‌లో 24 బంతుల్లో సాధించిన తన రికార్డునే అధిగమించాడు. అభిషేక్ 28 బంతుల్లో 61 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. ఆ తర్వాత తిలక్ వర్మ తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 21 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. శివమ్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. దీంతో భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్‌కు హసన్ నవాజ్ అండగా నిలిచాడు. భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ 51 బంతుల్లోనే 96 పరుగులు చేశాడు. సైమ్ అయూబ్ (29) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. భారత స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసి పాక్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేశారు. చివర్లో శివమ్ దూబే కూడా రెండు వికెట్లు పడగొట్టడంతో పాక్ 20 ఓవర్లలో లక్ష్యానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో భారత్ స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఆసియా క్రీడల క్రికెట్లో మహిళల స్వర్ణం కూడా భారత్ ఖాతాలో చేరడం తెలిసిందే. ఇప్పుడు పురుషుల టీమ్ కూడా ఫైనల్లో గెలవడంతో క్రికెట్లో భారత్ గోల్డెన్ డబుల్ సాధించినట్టయింది.

# రెజ్లింగ్‌లో భారత్‌కు పసిడి

**- వరల్డ్ ఛాంపియన్‌ను ఓడించిన అమన్**



రత రెజ్లర్ అమన్ సెహ్రావత్ ఆసియా క్రీడల్లో పసిడి పతకం సాధించాడు. శనివారం జరిగిన 57 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ ఈవెంట్‌లో అతడు నార్త్ కొరియా రెజ్లర్, వరల్డ్ ఛాంపియన్ హన్ చాంగ్ సంగ్‌ను 11–7 తేడాతో ఓడించి స్వర్ణం పట్టేశాడు. కాగా, అతడు 2023 హంగ్జౌ ఆసియా క్రీడల్లో ఇదే విభాగంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. ఇక 2024 పారిస్ ఒలింపిక్స్‌లోనూ అమన్ కాంస్యం నెగ్గాడు. అలాగే ఈ విజయంతో అమన్ అరుదైన ఘనత సాధించాడు. ఆసియా క్రీడల 57 కేజీల ఫ్రీ స్టైల్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం నెగ్గిన భారత తొలి రెజ్లర్‌గా రికార్డులకెక్కాడు. గతంలో ఏ అథ్లెట్ కూడా ఈ విభాగంలో భారత్‌కు పసిడి పతకం రాలేదు. మరోవైపు రెజ్లింగ్‌లోనే బ్రాంజ్ మెడల్ వచ్చే అవకాశం త్రుటిలో చేజారింది. ఇవాళ కాంస్య పతక పోరులో బరిలోకి దిగిన భారత రెజ్లర్ సాగర్ జగ్లాన్ ఓడిపోయాడు. 73 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో సాగర్ కజకిస్థాన్‌కు చెందిన రెజ్లర్ నుర్కోజా కైపోనవ్‌ను ఢీ కొట్టాడు. ఈ పోరులో 30 సెకన్లలోనే సాగర్ కిందపడిపోయి పరాజయం పాలయ్యాడు. దీంతో అతడికి కాంస్యం చేజారింది. భారత్‌కు ఇది నాలుగో గోల్డ్ మెడల్ కావడం విశేషం. ఈ ఈవెంట్‌కు ముందు భారత్ మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో కుంకుమ్ మహోద్ పసిడి ముద్దాడింది. దక్షిణ కొరియాకు చెందిన ఓ యెజిన్‌తో జరిగిన ఫైనల్లో 5– 5తో స్కోర్ సమమైనా షూట్‌ఔట్‌లో కంకుమ్ విజయం సాధించింది. ఆ తర్వాత కొద్ది సేపటికే గోల్ఫ్‌లో మెడల్ వచ్చింది. మహిళా గోల్ఫర్ ప్రణవి ఉర్స్ స్వర్ణ పతకం అందుకుంది. ఇక పురుషుల క్రికెట్‌లోనూ భారత్ జట్టు కూడా గోల్డ్ మెడల్ సాధించింది. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో శ్రేయస్ సేన నెగ్గింది. దీంతో ఆసియా క్రీడల్లో వరుసగా రెండోసారి టీమ్ఇండియా పసిడి పతకం ముద్దాడింది. 2023 హాంగ్జౌ క్రీడల్లోనూ భారత్‌కు స్వర్ణం వచ్చింది. కాగా, ప్రస్తుత విజయంతో ఈ క్రీడల్లో భారత్‌కు 20వ పసిడి పతకం వచ్చింది. ఓవరాల్‌గా ఇప్పటిదాకా 86 పతకాలు భారత్ ఖాతాలో ఉన్నాయి. ఇందులో 26 రజతాలు, 36 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ ప్రస్తుతం ఐదో స్థానంలో కొనసాగుతోంది.

# సన్ రైజర్స్ హైదరాబాద్‌లో కెప్టెన్సీ రగడ!

ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ అత్యంత నిలకడైన జట్టనే పేరుంది. గతంలో తమ బౌలింగ్‌తో 150 పరుగుల టార్గెట్‌ను కూడా చాలా సార్లు డిఫెండ్ చేసుకుంది. అయితే 2020 నుంచి సన్ రైజర్స్ ఆట గాడి తప్పింది. 2023 వరకు పేలవ ప్రదర్శన చేసింది. జట్టుకు పెద్దగా పాపులారిటీ కూడా కనిపించలేదు. అయితే 2024 నుంచి సన్ రైజర్స్ హైదరాబాద్ పేరు మార్మోగింది. దూకుడైన ఆటతో అదరగొట్టింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్‌లు సన్ రైజర్స్‌కు ఎనలేని క్రేజ్‌ను తీసుకొచ్చారు. గత మూడు సీజన్లలో జట్టుకు విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అయితే తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ముసలం మొదలైనట్లు వార్తలు వస్తున్నాయి. డాషింగ్ ప్లేయర్ సన్ రైజర్స్ హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కెప్టెన్సీ విషయంలో సదరు ప్లేయర్ అసంతృప్తితో ఉన్నట్లు దాంతో అతడు జట్టును వీడేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో సన్ రైజర్స్ మొదట్లో ఆడిన మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేడు. దాంతో ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా.. అభిషేక్ శర్మను వైస్ కెప్టెన్‌గా మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ ఆకట్టుకున్నాడు. అయితే తనకు కాకుండా ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ ఇవ్వడంపై అభిషేక్ శర్మ గుర్రుగా ఉన్నట్లు సమాచారం.దాంతో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌ను వీడేందుకు సిద్ధమైనట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇవన్నీ అవాస్తవాలు అంటూ సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.అభిషేక్ శర్మ కెప్టెన్సీ విషయంలో నిజంగా అసంతృప్తిగా ఉంటే మాత్రం అది అతడి కెరీర్‌ను నాశనం చేసే అవకాశాలు ఉన్నాయి.

ఎందుకంటే ఇషాన్ కిషన్‌కు కెప్టెన్‌గా ఎంతో అనుభవం ఉంది. అభిషేక్ శర్మ అలా కాదు. ఇక ఆరెంజ్ ఆర్మీకి అభిషేక్ శర్మ అంటే ఎనలేని ప్రేమ. అతడు జట్టును వీడితే మాత్రం అది ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.

ప్రస్తుతం అభిషేక్ శర్మకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఇతర జట్లు అతడిపై భారీ డబ్బు పెట్టే అవకాశం కూడా ఉంది. అయితే కెప్టెన్సీని ఆఫర్ చేస్తుందా అనేది అనుమానమే. సన్ రైజర్స్‌లో అయితే అతడికి వైస్ కెప్టెన్సీ ఉంటుంది.

# విండీస్ ముందు భారీ లక్ష్యం!




వెస్టిండీస్‌తో ఆఖరి వన్డేలో టీమిండియా 352 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. కేఎల్ రాహుల్(87 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 129 నాటౌట్) అజేయ శతకంతో కదం తొక్కడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(85 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 92) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్(69 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. నమన్ ధీర్(21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) పర్వాలేదనిపించాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(3/62) మూడు వికెట్లు తీయగా.. కీమో పాల్(2/71) రెండు వికెట్లు పడగొట్టాడు. గుడకేష్ మోతీ ఒక వికెట్ తీసాడు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జైడెన్ సీల్స్ వేసిన మూడో ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(1), విరాట్ కోహ్లీ(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. గిల్ క్యాచ్ ఔట్ కాగా.. విరాట్ కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 4 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో రోహిత్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్ జట్టును ఆదుకున్నారు. ఆచితూచి ఆడిన ఈ జోడీ తొలి పవర్ ప్లేలో 2 వికెట్లకు 28 పరుగులే చేసింది. పవర్ ప్లే అనంతరం రోహిత్ శర్మ దూకుగా ఆడాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. రుతురాజ్ గైక్వాడ్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 19.5 ఓవర్లలో 100 పరుగులు చేసింది.రుతురాజ్ గైక్వాడ్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. రోహిత్ శర్మ సెంచరీ దిశగా సాగాడు. అయితే 92 పరుగుల వద్ద భారీ సిక్సర్ బాదే ప్రయత్నం చేసిన రోహిత్ శర్మ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి శతకాన్ని చేజార్చుకున్నాడు. కాసేపు నిదానంగా ఆడి ఉంటే హిట్ మ్యాన్ సెంచరీ పూర్తయ్యేది. కానీ కీమో పాల్ ఊరించే బౌన్సర్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 137 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. రోహిత్ ఔటైన వెంటనే రుతురాజ్ గైక్వాడ్ కూడా క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్, నమన్ ధీర్ దూకుడుగా ఆడారు. విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. రాహుల్ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. నమన్ ధీర్(30) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 95 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. నితీష్ కుమార్ రెడ్డి(9) బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకోగా.. అన్షుల్ కంబోజ్(17)తో కలిసి రాహుల్ జట్టును ముందుకు నడిపించాడు.కంబోజ్ 2 భారీ సిక్స్‌లతో ఆకట్టుకున్నాడు. అతను విఫలమైనా.. గుర్నూర్ బ్రార్ సాయంతో జట్టు స్కోర్‌ను 300 ధాటించిన రాహుల్... 80 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన రాహుల్.. జట్టుకు 351 పరుగుల భారీ స్కోర్ అందించాడు.తుది జట్లు:వెస్టిండీస్: జాన్ క్యాంప్‌బెల్, జువెల్ ఆండ్రూ, షాయ్ హోప్ (వికెట్ కీపర్/కెప్టెన్), అమీర్ జాంగూ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, కీమో పాల్, మాథ్యూ ఫోర్డే, అల్జారీ జోసెఫ్, గుడాకేష్ మోటీ, జెడెన్ సీల్స్, విటెల్ లాప్స్‌భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, అన్షుల్ కంబోజ్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్.





## రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్‌ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు. ఈ అనూహ్య పరిణామానికి రచిత ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, వెంటనే తేరుకుని నవ్వేశారు. అభిమాని అత్యుత్సాహాన్ని ఆమె సానుకూలంగా తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

# 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే..?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది.అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం.'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.



# 'ఎవ్వరినీ వదిలిపెట్టను'

### - 'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై ఎన్టీఆర్ ఫైర్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే ' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'స్త్రీలను తల్లులుగా, దేవతలుగా పూజించే గడ్డ ఇది. ఈ 'మాతృదేవో భవ' అనేది ఒక మాట మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో భాగం. అలాంటి ఈ గడ్డపై పుట్టిన కొందరు వ్యక్తులు, ఒక స్త్రీని అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను ఇంతటి నీచమైన దాన్ని సృష్టించేందుకు ఉపయోగించడం మాటల్లో చెప్పలేనంత సిగ్గుచేటు. చుట్టమల్లె వీడియోను మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒకరికి జరిగింది. రేపు మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది ఒక తీవ్రమైన సమస్య. ఏఐ దుర్వినియోగం చేయకుండా కఠినమైన నిబంధనలను తీసుకురావాలని నేను రాష్ట్ర, భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాను' అని ఎన్టీఆర్ ఎక్స్?లో పోస్టు చేశారు. అయితే చుట్టమల్లే పాటను ఎవరో ఏఐ ఉపయోగించి మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపైనే ఎన్టీఆర్ ఫైర్ అయ్యారు. ? కాగా, 2024లో వచ్చిన దేవర సినిమాలోని చుట్టమల్లే పాట సూపర్ హిట్టయ్యింది. ఇందులో ఎన్టీఆర్- జాన్వీ కపూర్ డాన్స్ ఆకట్టుకుంది. రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు లిరిక్స్ అందించగా, శిల్పా రావు ఆలపించారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించారు. ఈ పాటకు యూట్యూబ్‌లో 100ం మిలియన్ వ్యూస్ వచ్చాయి. కాగా, హీరోయిన్లు డీప్‌ఫేక్ బారిన పడడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ పలు ఇండస్ట్రీలకు చెందిన హీరోయిన్లకు ఇలాంచి ఛేదు అనుభవం ఎదురైంది. మార్ఫింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. ఇటీవల 'అర్జున్ రెడ్డి' ఫేమ్ హీరోయిన్ శాలిని పాండే కూడా ఏఐ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఆమెపై అభ్యంతరకరంగా వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వీడియోలపై శాలిని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వీడియోలను ఎవరు షేర్ చేయొద్దని, డౌన్‌లోడ్ చేయొద్దని కోరారు. అంతకుముందు మృణాల్ ఠాకూర్, కీర్తి సురేశ్, రష్మిక మంధన్నా, కత్రినా కైఫ్‌కు కూడా ఇలాంటి ఛేదు అనుభవం ఎదురైంది. ఇలాంటి వాటిపై పలువురు ఇప్పటికే చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

# నేను చాలా అదృష్టవంతుడిని..

టాలీవుడ్ లవ్ బర్డ్స్ రష్మిక మందన్న, విజయ్ దేవరకొండలు తమ సుదీర్ఘ ప్రేమాయణానికి తెరదించి ఈ ఏడాది ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్‌లో తెలుగు, కొడవ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత తొలిసారిగా ఈ జంట కలిసి నటిస్తోంది. అదే రణబాలి.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 16న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక- విజయ్ దేవరకొండలు పాల్గొన్నారు. రణబాలి సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశాం.. అప్పట్లో వరి అన్నం దొరకడమే కష్టంగా ఉండేది. ఆ ఫీల్ తీసుకురావడానికి కొన్ని షాట్స్ కోసం మంచినీరు మాత్రమే తీసుకుని మూడు రోజుల పాటు ఉన్నాం. ఇందుకోసం రోజుకు 6 లీటర్లు మంచినీరు తీసుకునే విధానం నుంచి షూటింగ్ చివరి నాటికి కేవలం ఐస్ క్యూబ్స్‌తో దాహం తీర్చుకున్నా. చివరికి తట్టుకోలేక నా స్టాఫ్‌ని కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పేవాడిని అని విజయ్ దేవరకొండ ఈ సినిమా షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఇక మీ పెళ్లి జరిగిన తర్వాత ప్రతి నెలా వన్ మంథ్ యానివర్సరీ సెలబ్రెట్ చేసుకుంటారా అని యాంకర్



అడగ్గా.. దీనికి రష్మిక స్పందిస్తూ విజయ్ అలాంటివి సెలబ్రేట్ చేసుకోరు. కానీ కొంతమంది మాత్రం ఇలాంటి ఇష్టపడతారు. ప్రతి పుట్టినరోజూ ముఖ్యమైనదే, మనం రోజు రోజుకు పెద్దవారిగా అయిపోతున్నాం. ఈ భూమ్మీద ఎంతకాలం ఉంటామో తెలియదు, అందువల్ల సెలబ్రేషన్స్ అనేది ముఖ్యం. చిన్నదైనా పెద్దదైనా సెలబ్రేట్ చేసుకోవాలి.. కనీసం కేక్ అయినా కట్ చేసుకోవాలి అని రష్మిక అభిప్రాయపడ్డారు. దీనికి విజయ్ స్పందిస్తూ.. రష్మిక నా జీవితంలోకి సంబరాలను తీసుకొచ్చింది. ఇప్పుడిప్పుడే హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్నాం.. కానీ నా దృష్టిలో ప్రతిరోజూ లేచిన దగ్గరి నుంచి యుద్ధం చేయాల్సిందే అన్నారు. పలు భాషలలో మాట్లాడటం, పనిచేయడం గురించి రష్మికను యాంకర్ ప్రశ్నించగా.. చిన్నప్పుడు నేను తమిళ సినిమాలు చూస్తూ పెరిగాను. అందువల్ల తమిళ్ మాట్లాడం కొంచెం తెలుసు.. మేనేజ్ చేయగలను. కానీ తెలుగు పూర్తిగా కొత్త భాష, కొత్త ఇండస్ట్రీ, పెద్ద పెద్ద డైలాగ్స్ ఇస్తున్నారు. నా అసిస్టెంట్ తెలుగోడు.. ఆయనకి ఏమైనా చెప్పాలంటే నేను ఖచ్చితంగా తెలుగు నేర్చుకోవాలి. ఇండస్ట్రీలో అందరితో తెలుగులో మాట్లాడాలి. కొన్ని పదాలు, వాటి మీనింగ్ నేర్చుకుందామని ట్రై చేశా. ఒకరు తెలుగులో మాట్లాడుతున్నారంటే వాళ్లకి రిప్లయ్ అదే భాషలో ఇవ్వాలని రష్మిక పేర్కొన్నారు. తనకి తమిళ్, కన్నడ, కొడవ, తుళు, తెలుగు, హిందీ మాట్లాడుతుందని విజయ్ ప్రశంసించారు.

## 'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

### - నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ. 150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ. 120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు,




వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ. 100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, పైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.